

keratam.in www.digital.keratam.in
కెరటం
డిజిటల్ విప్లవం
శుక్రవారం 14, ఏప్రిల్ 2023 తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ గుర్తింపు పొందిన మీడియా సంస్థ

# నేనున్నానని.. మీకేం కాదని!

- చీమలపాడు ఘటనలో గాయపడిన క్షతగాత్రులకు పొంగులేటి మనోధైర్యం
- అన్ని విధాలుగా అండగా ఉంటానని హామీ
- తక్షణ సాయంగా ఐదు కుటుంబాలకు రూ.25 వేలు చొప్పున ఆర్థికసాయం

3వ పేజీలో..

## 'విజయ'లో ముగిసిన టాస్క్ శిక్షణ తరగతులు



**ఖమ్మం టౌన్, కెరటం న్యూస్ :** విజయ ఇంజనీరింగ్ కళాశాలలో గత మూడు రోజులుగా పైథాన్ ప్రోగ్రామింగ్ మీద టాస్క్ మరియు కంప్యూటర్ సైన్స్ విభాగం వారు సంయుక్తంగా శిక్షణా తరగతులు నిర్వహించినారు.శిక్షణా తరగతులలో పైథాన్ ప్రోగ్రామింగ్ మీద విద్యార్థులకు ఎంతో అవసరమైన ప్రాక్టికల్ థియరీ నాలెడ్జ్‌ని పెంపొందించడం జరిగింది. టాస్కర్ రిసోర్స్ పర్సన్ వి రాకేష్ రెడ్డి మాట్లాడుతూ విద్యార్థులు ఎంతో ఉత్సాహంగా ఈ తరగతులలో పాల్గొని, చాలా విషయాలు తెలుసుకున్నారు. సబ్జెక్ట్ నేర్చుకోవడానికి, ఉద్యోగావకాశాలు పొందటానికి ఉపయోగపడుతుంది అని చెప్పారు. ఇలాంటి ప్రోగ్రామ్‌లు ఎప్పటికప్పుడు ఏర్పాటు చేస్తున్న కళాశాల వైస్ చైర్ పర్సన్ శ్రీమతి విజయలక్ష్మికి కళాశాల ప్రిన్సిపల్ ఇతర సిబ్బందికి కృతజ్ఞతలు తెలియజేశారు. కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ జి జాన్ బాబు,వైస్ ప్రిన్సిపాల్ డాక్టర్ శ్రీనివాసరావు,ఎకడమిక్ డైరెక్టర్ వి చిన్నయ్య, ట్రైనింగ్ అండ్ ప్లేస్ మెంట్ ఆఫీసర్ కిరణ్ కుమార్, డిసిప్లేన్ హెడ్ డాక్టర్ ఫరీద్ బాబా, సిబ్బంది పాల్గొన్నారు.

### రైతాంగ పోరాటంలో ఏఐకేఎస్ పాత్ర

# చారిత్రాత్మకమైనది

- పార్లమెంటులో మద్దతు ధర చట్టం చేయాలి
- వైరా నియోజకవర్గ కేంద్రంలో ఏఐకేఎస్ జెండా ఆవిష్కరణ

**కారేపల్లి, కెరటం న్యూస్ :** రైతాంగ పోరాటంలో అఖిల భారత కిసాన్ సభ (ఏఐకేఎస్)ది చారిత్రాత్మకమైన పోరాటమని తెలంగాణ రైతు సంఘం జిల్లా కార్యదర్శి బొంతు రాంబాబు మాట్లాడుతూ.. రైతు సమస్యల పరిష్కారం కోసం స్వాతంత్రానికి పూర్వం 1936 లోనే ఏఐకేఎస్ ఏర్పడిందని పేర్కొన్నారు. ఏఐకేఎస్ 88వ ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా గురువారం వైరా నియోజకవర్గ కేంద్రంలో బోడేపూడి వెంకటేశ్వరరావు భవన్ వద్ద మరియు గొల్లెన్‌పాడులో ఏఐకేఎస్ జెండాలు ఎగరవేశారు ఈ సందర్భంగా మాట్లాడుతూ ఓ పక్క స్వాతంత్ర్య ఉద్యమం, మరోపక్క రైతాంగ సమస్యలపై పోరాటం చేసిందని, తెలంగాణ సాయుధ రైతాంగ పోరాటం చేసిన ఘనత ఏఐకేఎస్ కు ఉందని కొనియాడారు. ఓ పక్క రైతు సమస్యల పరిష్కారం కోసం పోరాడుతూనే స్వాతంత్ర పోరాటంలోనూ విరోచితంగా పోరాడిందని, నేటికీ రైతుల పక్షాన పోరాటం చేస్తూనే ఉందని పేర్కొన్నారు. ఇటీవలే ఢిల్లీలో రైతు వ్యతిరేక చట్టాలపై జరిగిన పోరాటంలో ఏఐకేఎస్ కీలక పాత్ర పోషించిందని గుర్తు చేశారు. పార్లమెంటులో రైతుకు గిట్టుబాటు ధర కల్పించేలా చట్టం తేవాలన్నారు. కార్యక్రమంలో తెలంగాణ రైతు సంఘం జిల్లా సహాయ కార్యదర్శి చింతనిప్పు చలపతి రావు, జిల్లా కమిటీ సభ్యులు బొంతు సమత, పట్టణ అధ్యక్షులు మల్లెంపాటి రామారావు, మండల కార్యదర్శి కిలారు శ్రీనివాసరావు తదితరులు పాల్గొన్నారు.






### చీమలపాడు క్షతగాత్రులకు

# కేటీఆర్, నామ పరామర్శ

- క్షతగాత్రులకు మెరుగైన వైద్యం అందించాలని నిమ్స్ వైద్య బృందానికి సూచన
- ప్రభుత్వం అన్ని విధాలా అండగా ఉంటుందని బాధితులకు భరోసా
- ప్రస్తుతం నిలకడగా క్షతగాత్రుల ఆరోగ్యం

**ఖమ్మం/హైదరాబాద్, ఏప్రిల్ 13 :** హైదరాబాద్ నిమ్స్ ఆస్పత్రిలో చికిత్స పొందుతున్న ఖమ్మం జిల్లా చీమలపాడు అగ్ని ప్రమాద ఘటన క్షతగాత్రులను గురువారం రాష్ట్ర మంత్రి కేటీఆర్, పార్టీ లోక్ సభా పక్ష నాయకులు, ఖమ్మం పార్లమెంట్ సభ్యులు నామ నాగేశ్వర రావు, మంత్రి పువ్వాడ అజయ్ కుమార్ పరామర్శించారు. క్షతగాత్రులకు అందుతున్న వైద్య సేవలపై వైద్య బృందంతో ప్రత్యేకించి మాట్లాడి, క్షతగాత్రుల కుటుంబ సభ్యులకు భరోసా కల్పించారు. క్షతగాత్రులకు అందుతున్న వైద్య సేవలపై ఆరా తీసి, పలు సూచనలు చేశారు.ఈ సందర్భంగా కేటీఆర్, నామ మీడియా తో మాట్లాడుతూ చికిత్స పొందుతున్న వారి ఆరోగ్య పరిస్థితి ప్రస్తుతానికి నిలకడగానే ఉందన్నారు.



బాధితులకు ప్రభుత్వం అన్ని విధాలా అండగా ఉందని భరోసా కల్పించారు. ఈ ఘటన జరగడం అత్యంత దురదృష్టకరమన్నారు. ఇన్ని రోజులు మాతో ఉన్న పార్టీ కుటుంబ సభ్యులు ప్రాణాలు కోల్పోవడం బాధగా ఉందని నామ నాగేశ్వరరావు పేర్కొన్నారు. ఎలాగైనా క్షతగాత్రులను కాపాడు కునేందుకు వైద్య బృందం ఎంతగానో కృషి చేస్తుందని తెలిపారు.నిమ్స్ లో క్షతగాత్రులకు మెరుగైన, నాణ్యమైన వైద్యం అందేలా దగ్గరుండి పర్యవేక్షిస్తున్నామని నామ తెలిపారు. బాధితులంతా త్వరగా కోలుకుని, క్షేమంగా ఇంటికి తిరిగి వస్తారని నామ భరోసా కల్పించారు. వారి వెంట నిమ్స్ డైరెక్టర్ బీరప్ప, ఓఎస్డీ గంగాధర్ ఉన్నారు.

# ఆత్మీయ సమ్మేళనాలు మరణాలకు మార్గం కారాదు

**మృతుల కుటుంబాలకు న్యాయం చేయాలి**

**క్షతగాత్రులకు మెరుగైన వైద్యం అందించాలి**

**ఎల్ హెచ్ పి ఎస్ రాష్ట్ర ఉపాధ్యక్షుడు బద్రు నాయక్**



**ఖమ్మం ఏప్రిల్ 13, కెరటం న్యూస్**

ఆత్మీయ సమ్మేళనం పేరుతో కారేపల్లి మండలం చీమలపాడు లో ఏర్పాటుచేసిన కార్యక్రమం అమాయక ప్రజలకు ముఖ్యంగా పేద గిరిజన లంబాడీల పాలిట మృత్యు పాషంగా మారిన ఉదంతను దృష్టిలో పెట్టుకొని ఇకనైనా ఆత్మీయ సమ్మేళనలను ఆశమాషి గా అనుమతులను ఇవ్వవద్దని, ఆత్మీయ సమినల్ లు మరణలకు మార్గం కారాదని లంబాడి హక్కుల పోరాట సమితి ( ఎల్ హెచ్ పి ఎస్) రాష్ట్ర ఉపాధ్యక్షుడు బాణోతు బద్రు నాయక్ అన్నారు. గురువారం సంఘం కార్యాలయంలో జరిగిన సమావేశంలో ఆయన మాట్లాడారు. ఆత్మీయ సమ్మేళన పేరుతో జరిగే సమావేశాల సందర్భంగా చలవిడిగా విచ్చలవిడిగా బాణాసంచా కాల్చడం ఎలాంటి జాగ్రత్తలు తీసుకోకుండా నిర్వాహకులు నిర్లక్ష్యంగా వ్యవహరించడం వల్ల గ్యాస్ సిలిండర్ పేలటం, ఇరువురు చనిపోవడం మరికొందరు తీవ్రంగా గాయాలు కావడం క్షమించరాని తప్పిదమన్నారు. మృతి చెందిన కుటుంబాలకు తగిన న్యాయం చేయడమే కాకుండా క్షతగాత్రులకు మెరుగైన వైద్యం అందించడంతో పాటు వారి కుటుంబాలను ఆదుకోవాలని కోరారు. ఇలాంటివి సంఘటనలు మరోసారి పునరతావృతం కాకుండా అధికార పార్టీ నాయకులు ముందస్తు చర్యలు చేపట్టాలని సూచించారు. పార్టీ తరపున ప్రభుత్వం తరపున ఎక్స్గ్రేషియే చెల్లించడమే కాకుండా వారి కుటుంబ సభ్యుల లో ఒకరికి ఉద్యోగ అవకాశాలు కల్పిం చాలని డిమాండ్ చేశారు. ఈ సమావేశంలో జిల్లా ఉపాధ్యక్షుడు సంతోష్ నాయక్, జిల్లా కార్యదర్శి జి. రవీందర్ నాయక్, మహిళా అధ్యక్షురాలు బి. ఉపేంద్ర నాయక్, నాయకులు రమ్య, వీరన్న నాయక్, అనిల్ నాయక్, శ్రీనివాస్ నాయక్ పాల్గొన్నారు.

# అన్ని వర్గాల ప్రజల ఆరాధ్యుడు అంబేద్కర్

**సండ్ర వెంకట వీరయ్య, శాసనసభ్యులు సత్తుపల్లి**



**వనం నాగయ్య, కెరటం న్యూస్**

డాక్టర్ బాబు సాహెబ్ అంబేద్కర్ ఒక కులానికో, మతానికి చెందిన వ్యక్తి కాదని, అన్ని వర్గాల ప్రజల ఆరాధ్య దైవం అంబేద్కర్ అని సత్తుపల్లి శాసనసభ్యులు సండ్ర వెంకట వీరయ్య పేర్కొన్నారు. అంబేద్కర్ జయంతి సందర్భంగా జ్ఞాన దీపిక సంస్థ ఆధ్వర్యంలో మండల ప్రజా పరిషత్ సత్తుపల్లి నందు అంబేద్కర్ జీవిత చరిత్రపై వ్యాసరచన పోటీల విజేతలకు నగదు బహుమతులు ప్రధానోత్సవ కార్యక్రమం కార్యక్రమంలో పాల్గొన్న సండ్ర వెంకట వీరయ్య మాట్లాడుతూ, దేశంలో ఏ రాష్ట్రంలో పరిపాలన భవనానికి అంబేద్కర్ పేరు పెట్టలేదని దేశ చరిత్రలో మొట్టమొదటిసారిగా తెలంగాణ సచివాలయానికి అంబేద్కర్ పేరు పెట్టిన ఘనత ముఖ్యమంత్రి కేసీఆర్ కే చెందుతుందని, దేశ చరిత్రలో 125 అడుగుల ఎత్తు గల అంబేద్కర్ విగ్రహాన్ని పెట్టిన చరిత్ర ముఖ్యమంత్రి చంద్రశేఖర రావు గారికి దక్కుతుందని దక్కుతుందని ఆయన తెలిపారు. సత్తుపల్లి నియోజకవర్గ కేంద్రంలో దళిత శాసనసభ్యుడిగా అంబేద్కర్ విగ్రహం తన హయాంలో ఏర్పాటు చేసుకోవడం, ఆ మహనీయుడికి నేను అందించే కృతజ్ఞత అని



భావోద్యోగానికి గురయ్యారు. అనగారిని వర్గాల ఆశాజ్యోతి అంబేద్కర్ జయంతి, వర్ధంతి కార్యక్రమాలకు అన్ని వర్గాల ప్రజలు నివాళులర్పించడం ఆయన ఇచ్చిన రాజ్యాంగానికి, ఆయన ఇచ్చిన ప్రజాస్వామ్య విలువలకు ఆయన ఇచ్చిన మానవ హక్కుల కు, ఆయన ఇచ్చిన మత స్వేచ్ఛకు, ఆయన అందించిన బావ స్వేచ్ఛకు కృతజ్ఞతలు తెలిపిన వారమవుతామని తెలిపారు ఈ కార్యక్రమంలో అంబేద్కర్ జీవిత చరిత్ర వ్యాసరచన పోటీల్లో గెలుపొందిన విద్యార్ధులకు నగదు బహుమతులు అందజేశారు. ఈ కార్యక్రమం విజయవంతం చేయటానికి కృషి చేసిన థామస్, కుమారి దంపతులను అభినందించారు. ఈ కార్యక్రమంలోని బాసర స్టూడెంట్ కందుకూరు కు చెందిన బాగా సాత్విక ఆర్థిక ఇబ్బందులు ఎదుర్కొంటున్న విషయాన్ని గ్రహించిన శాసనసభ్యులు సండ్ర వెంకట వీరయ్య 20 వేల రూపాయలు వేదికపై అందించారు .ప్రజ్ఞా దీపిక బాధ్యులు అధ్యక్షతన జరిగిన కార్యక్రమంలో సత్తుపల్లి మున్సిపల్ చైర్మన్ కూసంపూడి మహేష్, సత్తుపల్లి మండల పరిషత్ అధ్యక్షురాలు దొడ్డ హేమావతి, మండల అభివృద్ధి అధికారి సుభాషిని, ఆత్మ చైర్మన్ వనమా వాసు, స్వచ్ఛంద సంస్థ చిత్తలూరి ప్రసాద్, కౌన్సిలర్లు, వివిధ ప్రజాసంఘాల బాధ్యులు పాల్గొన్నారు.

# ఆత్మీయ సమ్మేళనం పేరుతో మారణ హెూమానికి పాల్పడ్డ బి.ఆర్.ఎస్ పార్టీ

**బహుజన్ సమాజ్ పార్టీ దుమ్ముగూడెం మండల అధ్యక్షులు. కంచర్ల సింహాద్రి. ఆరోపణధ**

**కెరటం న్యూస్ ఏప్రిల్ 13 దుమ్ముగూడెం :**

అధికార పార్టీ ప్రచార ఆర్భాటం కోసం అమాయక ప్రజల ప్రాణాలు తీస్తారా అని బహుజన్ సమాజ్ పార్టీ దుమ్ముగూడెం మండల అధ్యక్షులు కంచర్ల సింహాద్రి రాష్ట్ర ప్రభుత్వాన్ని ప్రశ్నించారు ఖమ్మం జిల్లా కారేపల్లి మండలం, చీమలపాడు లో బి.ఆర్.ఎస్. ఆత్మీయ సమ్మేళనం సందర్భంగా గ్యాస్ సిలిండర్ పేలుడు ఘటన లో మృతులు, క్షతగాత్రులకు న్యాయం చేయాలని ఆయన డిమాండు చేసారు ఆత్మీయ సమ్మేళనాల పేరుతో బి.ఆర్.ఎస్ పార్టీ మారణ హెూమానికి పాల్పడుతోందని ప్రచార ఆర్భాటంతో ప్రజల ప్రాణాలు తీస్తోందని, ఈ ఘటన కేవలం బి.ఆర్.ఎస్. నాయకుల తప్పిదమేనని, మృతులకు బి.ఆర్.ఎస్. పార్టీ నాయకులు బాధ్యత వహించాలని, పార్టీ కార్యక్రమం లో జరిగిన ఘటన కాబట్టి మృతుల కుటుంబాలకు కోటి రూపాయల ఎక్స్ గ్రేషియా, క్షతగాత్రులకు 50 లక్షల రూపాయల ఎక్స్ గ్రేషియాను బి. ఆర్. ఎస్. పార్టీయే చెల్లించాలని, గాయపడ్డ వారికి మెరుగైన వైద్యం అందించాలని అన్నారుఆత్మీయ సమ్మేళనం



పేరిట ఇంతటి నిర్లక్ష్యానికి కారణమైన వారిని బి.అర్.ఎస్ పార్టీ నుండి తొలగించాలని డిమాండ్ చేశారు, మరణించిన వారి కుటుంబాలకు గాయపడ్డవారి కుటుంబాలకు న్యాయం జరగాలని బహుజన్ సమాజ్ పార్టీ ఆధ్వర్యంలో శాంతి యుతంగా రాష్ట్రంలో పలుచోట్ల నిరసన తెలియజేస్తూ ఉంటే పోలీసులు వారిని అక్రమంగా అరెస్ట్ చేసి స్టేషన్ కి తరలించడం దారుణమని అన్నారు మృతుల కుటుంబాలకు న్యాయం జరిగే వరకు బీఎస్పీ పోరాడుతుంది తెలిపారు

## రావి ఆకుపై అంబేద్కర్ చిత్రం

**ఖమ్మం రూరల్, కెరటం న్యూస్**





అంబేద్కర్ జయంతిని పురస్కరించుకొని ఓ కళాకారుడు రావి ఆకుపై అంబేద్కర్ చిత్రాన్ని రూపొందించాడు. మండలంలోని తెల్దారుపల్లి ఉన్నత పాఠశాలలో చిత్రలేఖన ఉపాధ్యాయుడిగా పని చేస్తున్న తెల్దారుపల్లి గ్రామానికి చెందిన పాము నాగేశ్వరరావు అనే ఉపాద్యాయుడు రావి ఆకుపై అంబేద్కర్ చిత్రాన్ని రూపొందించి అంబేద్కర్ పై తనకున్న ప్రేమను చాటి చెప్పాడు.ఈ సందర్భంగా నాగేశ్వరరావు మాట్లాడుతూ న్యాయవాదిగా, ఆర్థికవేత్తగా, సామాజిక సంస్కర్తగా,రాజకీయవేత్తగా,భారత రాజ్యాంగ నిర్మాతగా అంబేద్కర్ ఈ దేశానికి చేసిన సేవలు చిరస్మరణీయమన్నారు.అ మహనీయుడు చూపెట్టిన బాటలో ప్రతి ఒక్కరూ కుల,మతాలకు అతీతంగా సోదరుభావంగా మెలగాలని కోరారు.

## మారాయి గూడెంలో సిసి రోడ్డు పనులు ప్రారంభం

**కెరటం న్యూస్ ఏప్రిల్ 13 దుమ్ముగూడెం:**



పి ఏం ఏ ఏ వై ఏ నిధులతో మారాయి గూడెం ఆర్ అండ్ బి రోడ్డు నుండి సోంది భద్రయ్య ఇంటి వరకు చేపడుతున్న 102 మీటర్ల సిసి రోడ్డు పనులు గురువారం ప్రారంభమయ్యాయి ఈ రోడ్డు నిర్మాణ పనులను మారాయి గూడెం సర్పంచ్ తోడం తిరుపతిరావు ఎంపీటీసీ పెనుబల్లి సీతమ్మ లు కొబ్బరికాయ కొట్టి ప్రారంభించారు ఈ సందర్భంగా సర్పంచ్ తోడం తిరుపతిరావు మాట్లాడుతూ స్థానిక మారాయిగూడెం గ్రామ ప్రజలు గత కొంతకాలంగా రహదారి సమస్యతో అనేక ఇబ్బందులు గురవుతున్న తున్న దృశ్య స్వస్థత పరిష్కారం చూపించేందుకుగాను నిధులు కేటాయించి సిసి రోడ్డు నిర్మాణం చేపడుతున్నట్లు తెలిపారు ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ అపకా గోపాలరావు గ్రామపంచాయతీ కార్యదర్శి సంపత్ శ్రీనివాస్ వార్డు సభ్యులు సోందే తాయలమ్మ గ్రామ పెద్దలు కారం కొమురయ్య సోందే భద్రయ్య కారం రాంబాబు సోందే ఎడమయ్యా సోడి రమేష్ ఐ టి డి ఏ ఏ ఈ వెంకటేశ్వర్లు గ్రామస్తులు పాల్గొన్నారు

## జర్నలిస్టుల సమస్యలు పరిష్కరించాలని ఉప సభాపతిని కలిసిన విజ్ఞప్తి చేసిన టిడబ్ల్యూజేఎఫ్ నాయకులు

**భద్రాద్రి సీతారాముల కళ్యాణ తలంబ్రాలు అందజేత**

**కెరటం న్యూస్ ఏప్రిల్ 13 దుమ్ముగూడెం:**



తెలంగాణ రాష్ట్ర ఉప సభాపతి కె పద్మారావు గౌడ్ ను తెలంగాణ వర్కింగ్ జర్నలిస్ట్ ఫెడరేషన్ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కమిటీ ఆధ్వర్యంలో గురువారం హైదరాబాదులో మర్యాద పూర్వకంగా కలిశారు. సికింద్రాబాద్ లోని ఆయన క్యాంపు కార్యాలయంలో కలుసుకొని ప్రింట్ అండ్ ఎలక్ట్రానిక్ మీడియాలో పనిచేస్తున్న వర్కింగ్ జర్నలిస్టుల సమస్యలను ఆయనకు విన్నవించారు. అర్హులైన జర్నలిస్టులందరికీ ఇల్లు ఇళ్ల స్థలాలతో పాటు, అక్రిడిటేషన్ కార్డులు అందజేయాలని, అన్ని కార్పొరేట్ హాస్పిటల్లో హెల్త్ కార్డుల ద్వారా ఉచితంగా వైద్యం అందించాలని, జర్నలిస్టుల పిల్లలకు ఉచిత విద్య వంటి పలు సమస్యలను ఆయన దృష్టికి తీసుకువెళ్లారు. దీంతో సానుకూలంగా స్పందించిన ఆయన జర్నలిస్టుల సమస్యను ముఖ్యమంత్రి దృష్టికి తీసుకువెళ్లి పరిష్కరించే విధంగా కృషి చేస్తానని హామీ ఇచ్చారు. ఈ సందర్భంగా ఆయనకు టిడబ్ల్యూజేఎఫ్ నాయకులు భద్రాద్రి రామయ్య కళ్యాణ తలంబ్రాలను అందజేశారు. ఈ కార్యక్రమంలో టిడబ్ల్యూజేఎఫ్ జిల్లా అధ్యక్ష కార్యదర్శులు పూదోట సూరిబాబు గుండెబోయిన వెంకటేశ్వర్లు రాష్ట్ర కార్యదర్శి కర్ర అనిల్ రెడ్డి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు వెలమ రాజేందర్ తదితరులు ఉన్నారు

# నేనున్నానని... మీకేం కాదని...!

### చీమలపాడు ఘటనలో గాయపడిన క్షతగాత్రులకు పొంగులేటి మనోధైర్యం

### అన్ని విధాలుగా అండగా ఉంటానని హామీ

### తక్షణ సాయంగా బాధిత ఐదు కుటుంబాలకు రూ.25 వేలు చొప్పున ఆర్థికసాయం

**హైదరాబాద్ బ్యూరో, కెరటం న్యూస్**





వారంతా ఖమ్మంజిల్లా లోని కారేపల్లి మండలం చీమలపాడు గ్రామానికి చెందిన వారు... రెక్కాడితే కానీ డొక్కాడని కుటుంబానికి చెందిన వ్యక్తులు వీరు.... దురదృష్టవశాత్తు బాణసంచా పేలుడు ఘటనలో క్షతగాత్రులయ్యారు.... ఈ విషయం తెలుసుకున్న ఖమ్మం మాజీ పార్లమెంటు సభ్యులు పొంగులేటి శ్రీనివాస రెడ్డి తీవ్ర విచారం వ్యక్తం చేస్తూ.... నిమ్స్ ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న ఈ ఐదుగురు క్షతగాత్రులను గురువారం పరామర్శించి మనోధైర్యం కల్పించారు. ఈ సమయంలో పొంగులేటిని చూడగానే బాధిత కుటుంబ సభ్యులంతా బోరున విలపించారు. వారి బాధను చూసిన పొంగులేటి కూడా తీవ్ర కన్నీంటి పర్యంతమయ్యారు. వెంటనే వారందరిని అక్కున చేర్చుకున్నారు. నేనున్నానని... మీకేం కాదని... భరోసాను ఇస్తూ తక్షణ సాయంగా ఒక్కో బాధిత కుటుంబానికి రూ.25వేలు చొప్పున ఆర్థికసాయాన్ని అందించారు. భవిష్యత్తులోనూ అన్ని విధాలుగా వారికి అండగా ఉంటానని హామీ ఇచ్చారు. క్షతగాత్రులంతా వీలైనంత త్వరగా గాయలబారి నుంచి కోలుకోవాలని దేవుణ్ని ప్రార్థించారు. బాధితులను పరామర్శించిన వారిలో బొర్రా రాజశేఖర్ తదితరులు ఉన్నారు.

# జడ్పీ చైర్మన్ లింగాల కమల్ రాజు చొరవతోనే యువకుడి కుటుంబానికి న్యాయం

### మృతుని కుటుంబానికి న్యాయం చేయాలని మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ చిత్తార్ నాగేశ్వరరావుని టౌన్ పార్టీ అధ్యక్షుడు కనుమూరు వెంకటేశ్వరావు ను ఆదేశించిన జడ్పీ చైర్మన్ లింగాల కమల్ రాజు

**మధిర, కెరటం న్యూస్**



జిల్లా పరిషత్ చైర్మన్ లింగాల కమల్ రాజు ఆదేశాలతో విద్యుత్ షాక్ తో మృతి చెందిన కుటుంబానికి న్యాయం జరిగేలా బిఆర్ఎస్ పార్టీ నాయకులు మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ చితార్ నాగేశ్వరరావు కనుమూరు వెంకటేశ్వరరావు రంగ ప్రవేశం చేసి మాట ఇచ్చి మాట తప్పిన పెద్దమనుషులను ఈరోజు పిలిపించి విద్యుత్ షాక్ తో మృతి చెందిన కుటుంబ సభ్యులతో మాట్లాడి ఇరు వర్గాలతో సుమారు 4 గంటల పాటు చర్చించి ఇచ్చిన మాట తప్పడం సరైన పద్ధతి కాదని అంబారుపేట గ్రామానికి చెందిన మృతుడు కుటుంబానికి తగిన న్యాయం చేయాలని వారు డిమాండ్ చేయటంతో సిరి మెడికల్ యాజమాన్యం వైపు వచ్చిన పెద్దల తో మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ చిత్తర్ నాగేశ్వరరావు కనుమూరి వెంకటేశ్వరరావు కలగజేసుకొని వారితో మాట్లాడి ఐదు లక్షల రూపాయలు మృతుని కుటుంబానికి నష్టపరిహారం కింద చెల్లించాలని చెప్పడంతో సిరి మెడికల్ యాజమాన్యం తరపున పెద్దలు ఒప్పుకొని ఇరు వర్గాల సమక్షంలో రూ 5 లక్షల రూపాయలు మృతుని కుటుంబానికి నష్టపరిహారం చెల్లించే విధంగా కృషి చేశారు. సిరి మెడికల్ యాజమాన్యం వైపు కటికల సీతారామరెడ్డి, బ్రహ్మారెడ్డి వచ్చి మాట్లాడి మృతుల కుటుంబానికి సహాయం అందించారు. మధిర నియోజకవర్గం లో ఎవరికి అన్యాయం జరగవద్దని అన్యాయం జరిగిన వైపు టిఆర్ఎస్ పార్టీ అండగా నిలబడాలని జడ్పీ చైర్మన్ లింగాల కమల్ రాజు పార్టీ నాయకులకు సూచించినట్లు టౌన్ పార్టీ అధ్యక్షుడు కనుమూరి పేర్కొన్నారు. నాలుగు లక్షల రూపాయలకే నిన్న ఒప్పందం జరిగితే ఈరోజు లింగాల కమల్ రాజు చొరవ తో మృతుని కుటుంబానికి 5 లక్షల రూపాయలు అందించారు. ఈ సందర్భంగా ఈ సమస్య పరిష్కారానికి వెంటనే స్పందించి కృషిచేసిన జడ్పీ చైర్మన్ లింగాల కమల్ రాజు గారి కి, ఈ సమస్య పరిష్కారాన్ని కృషి చేసిన నాయకులకు మృతుని కుటుంబ సభ్యులు, బంధువులు ఆ గ్రామ ప్రజలు ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేశారు.



# ఎన్జిటి కోర్టు ఉత్తర్వులను భేకాతరు చేస్తున్న తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వంపై చర్యలు తీసుకోవాలి

### సీతమ్మ సాగర్ బహులార్ధక ప్రాజెక్టు నిర్మాణ పనులను వెంటనే నిలిపివేయాలని కోరుతూ తెలంగాణ రాష్ట్ర గవర్నర్ శ్రీమతి తమిళిసై సౌందర్య రాజన్ కలిసి వినతిపత్రం అందించిన పిటిషనర్లు తెల్లం నరేష్ బూర లక్ష్మినారాయణ

**కెరటం న్యూస్ ఏప్రిల్ 13 దుమ్ముగూడెం**

తెలంగాణ రాష్ట్ర గవర్నర్ శ్రీమతి తమిలిసై సౌందర్య రాజన్ ని గురువారం హైదరాబాదులో అధికారిక నివాసంలో ఎన్జీటీ పిటిషనర్లు శ్రీ తెల్లం నరేష్ బూర లక్ష్మీనారాయణ లు భద్రాచలం శాసనసభ్యులు పొదెం వీరయ్య ఆధ్వర్యంలో కలిసి కోర్టు ఉత్తర్యులను బేకాతర్ చేస్తున్న తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వంపై చర్యలు తీసుకోవాలని సీతమ్మసాగర్ బహుళ ఆర్థిక ప్రాజెక్టు పనులు వెంటనే నిలిపివేయాలని గవర్నర్ను కోరారు ఎన్జీటీ కోర్టు సౌత్ జోన్ చెన్నై లో వీరు వేసిన పిటిషన్ కు నేషనల్ గ్రీన్ ట్రిబ్యునల్ కోర్టు సదరన్ జోన్ చెన్నై వారు 24 3 2023న జారీ చేసినటువంటి ఉత్తర్వులను గౌరవ తెలంగాణ రాష్ట్ర గవర్నర్ కి అందిస్తూ తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం కోర్టు ఉత్తర్వులను భేకాతరు చేస్తూ నేటికీ నిర్మాణ పనులు నిలిపివేయడం లేదని ఈ ప్రాజెక్టుకు సంబంధించి కనీసం పర్యావరణాలు అనుమతులు అటవీశాఖ అనుమతులు గాని లేకుండా ప్రాజెక్టు నిర్మాణ పనులు చేపడుతున్నారని సీతమ్మ సాగర్ బహులార్ధక ప్రాజెక్టు నిర్మాణ పనులు నిలిపివేయమని ఎన్జిటి కోర్టు ఉత్తర్వులు వెలువడిన వెంటనే పిటిషనర్లు మయిన మేము స్వయంగా జిల్లా కలెక్టర్ జిల్లా ఎస్పీ ఇరిగేషన్ శాఖ సూపరింటెండెంట్ ఇంజనీర్ కలిసి వినతి పత్రాలు అందించిన తర్వాత కూడా ఈ పనులు నిలిపివేయకుండా నిర్మాణ పనులు కొనసాగిస్తున్నారని కోర్టు ఆదేశాలను గౌరవించాల్సిన రాష్ట్ర ప్రభుత్వం కోర్టు ఆదేశాలను దిక్కరించడమే అవుతుందని తెలిపారు ఇందుకుగాను తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం పై తగు చర్యలు తీసుకొని వెంటనే సీతమ్మ సాగర్ బహుళ ఆర్థిక ప్రాజెక్టు నిర్మాణ పనులు నిలిపివేయాలని గవర్నమెంట్ కోరుతూ వినతి పత్రం అందించడం జరిగింది. గవర్నర్ ను కలిసిన వారిలో నాయకులు ఉబ్బ వేణు తదితరులు పాల్గొన్నారు

# నిన్న జరిగిన గ్యాస్ సిలిండర్ పేలుడు ఘటనలో మరణించిన వారి కుటుంబాలను పరామర్శించిన విజయబాయి

**కారేపల్లి, కెరటం న్యూస్**



చిమాలపాడు గ్రామం లో నిన్న జరిగిన గ్యాస్ సిలిండర్ పేలుడు ఘటనలో మరణించిన వారి కుటుంబాలకు వెళ్లి పరామర్శించారు. ఈ సందర్భంగా విజయభాయి గారు మాట్లాడుతూ..బాధితులను ప్రభుత్వం ఆదుకోవాలని.ఈ రోజు విజయ భాయి గారు డిమాండ్ చేశారు .మరణించిన వారి కుటుంబాలకు 50 లక్షలు.గాయపడిన వారికి 25 లక్షలు ఎక్స్ గ్రేసియ ఇవ్వాలని డిమాండ్ చేశారు.మరణించిన వారి కుటుంబం లో ఒకరికి .గాయపడిన వారి కి ప్రభుత్వ ఉద్యోగాలు ఇవ్వాలని డిమాండ్ చేశారు. కార్యక్రమం లో ఇమ్మడి తిరుపతిరావు మల్లెల నాగేశ్వరావు %ం ఎ% సైదులు. బానోతు రవీందర్. హేమ్లా నాయక్. మాలోత లాలూ.నాగన్న.దోమల సుధాకర్.నున్నా కాంతయ్య.మంగు నాయక్ తదితరులు పాల్గొన్నారు

# 60 ఏళ్ల రోడ్డు సమస్యను పరిష్కరించిన ప్రజాప్రతినిధులు అధికారులు

**కెరటం న్యూస్ ఏప్రిల్ 13 దుమ్ముగూడెం :**




మండల పరిధి సుబ్బారావు పేట గ్రామంలో మధ్య గుంపులో సుమారు 40 కుటుంబాల ప్రజలు నివసిస్తూ ఉండగా ఈ గుంపుకి గత 60 ఏళ్లుగా రహదారి మార్గం లేదు దీంతో పొలం గట్ల మీదే గుంపు ప్రజలు పాఠశాలలకు వెళ్లే విద్యార్థులు రాకపోకలు సాగిస్తున్నారు ఈ గుంపులో ఎవరైనా మరణించారంటే స్మశాన వాటికి తీసుకెళ్లాలి అన్నా ఈ పొలం గట్ల మీదనే నడక సాగించాలి వర్షాకాలం వచ్చిందంటే ఈ గుంపు ప్రజలకు కష్టాలు మొదలైనట్లే ఈ గుంపుకు రోడ్డు కోసం స్థానిక ప్రజా ప్రతినిధులు అధికారులు రాజకీయ పార్టీ నాయకులను పదేపదే ప్రాదేపడిన పరిష్కారం దొరకకపోవడంతో ఈ గుంపు వాసులు గడచిన మార్చి 27వ తారీఖున భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కలెక్టర్ కార్యాలయంలో ప్రజావాణిలో రోడ్డు సమస్యపై ఫిర్యాదు చేసి ఉన్నారు వీరి అర్జీ కాస్త దుమ్ముగూడెం మండల అధికారులకు ప్రజాప్రతితులకు చేరింది దీంతో ప్రజాప్రతినిధులు అధికారులు వెంటనే స్పందించి రోడ్డు సమస్యకు ప్రధానంగా ఆటంకంగా ఉన్న స్థలం విషయంపై స్థానికంగా భయం కన్నయ్య అనే రైతు తో మాట్లాడి ప్రభుత్వపరంగా వచ్చే పథకాలను అందించేందుకు అధికారులు హామీ ఇవ్వడంతో 8 అడుగుల వెడల్పుతో 200 మీటర్ల పొడవుతో రోడ్డు నిర్మాణం చేపట్టేందుకు స్థలాన్ని దానం చేశారు ఈ మేరకు జ్యుడీషియల్ బాండ్ పేపర్ పై రైతు రాసి ఇచ్చారు దీంతో ఆ గుంపు ప్రజలు హర్షం వ్యక్తం చేస్తూ ఇప్పటివరకు మధ్య గుంపుగా పిలవబడుతున్న ఈ గుంపుకి భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కలెక్టర్ అనుదీప్ చొరవతో రోడ్డు సమస్య పరిష్కారం అవడంతో ఆయన పేరున అనుదీప్ గుంపుగా నామకరణం చేసి తమ అభిమానాన్ని చాటుకున్నారు రోడ్డుకి స్థల సేకరణ పూర్తి కావడంతో స్థానిక గ్రామపంచాయతీ నిధులతో గురువారం రోడ్డు పనులను ప్రారంభించారు ఈ కార్యక్రమంలో జడ్పిటిసి తెల్లం సీతమ్మ ఎంపీపీ రేసు లక్ష్మి ఎంపీడీవో చంద్రమౌళి ఎంపీ ఓ ముత్యాలరావు సర్పంచ్ కన్నారావు ఎంపీటీసీ సోడి తిరుపతిరావు వార్డు సభ్యులు గ్రామస్తులు పాల్గొన్నారు